అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మనుబోలు: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మనుబోలులో జగనన్న సురక్ష శిబిరాన్ని మంత్రి కాకాణి గురువారం ప్రారంభి, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విధానాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలియజేశారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్ నగదు రూ.2,750 అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగేవారని, కానీ ప్రస్తుత పాలనలో అధికారులు ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారని, ఈఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డీఎల్‌డీఓ వసుమతి, తహసీల్దార్ శివకృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ వజ్రమ్మ, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ, సర్పంచ్ పద్మమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు హరిగోపాల్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ రామసుబ్బానాయుడు, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆదినారాయణ, రవీంద్రరెడ్డి, రమేష్, మహేంద్ర పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా..

పొదలకూరు : భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తాటిపర్తి బిట్-1 సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాటిపర్తి సచివాలయ శిబిరంలో 739 సర్టిఫికెట్లను అందజేశామన్నారు. తహసీల్దార్ కె.వీరవసంతరావు, ఎంపీడీఓ నగేష్‌కుమారి, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, సొసైటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుబ్బరాయుడు, సర్పంచ్ ఆదిలక్ష్మి, ఉపసర్పంచ్ పి.లచ్చారెడ్డి, ఎంపీటీసీ చెంచమ్మ పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్న సీఎం కావాలి

కొడవలూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగనన్న రాష్ట్రానికి సీఎంగా ఉండాలని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని కొత్తవంగల్లులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్రవర్ణాలకు సైతం సంక్షేమ పథకాలందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్‌లు పి.సుబ్రహ్మణ్యం, ఈ.రమాదేవి, ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్‌లు ఎ.సింధు, బి.లక్ష్మీబాయి, ఎంపీటీసీ ఎస్.ప్రసాద్, పార్టీ నేత మనోహర్‌బాబు, సచివాలయ కన్వీనర్ వి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి షబ్బీర్ పాల్గొన్నారు.



మనుబోలు : అర్జీదారుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మంచి స్పందన

ముత్తుకూరు : జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఎంపీడీఓ ప్రత్యూష అన్నారు. మండలంలోని కృష్ణపట్నం సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ పంచాయతీలో 34 మంది వలంటీర్లు 1,999 ఇళ్లను సర్వే చేసి 1,695 ఇళ్లను గుర్తించారు. వీరికి అవసరమైన 646 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఉపసర్పంచ్, వైఎస్సార్‌సీపీ నేత రాగాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, పోలయ్య పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం

తోటపల్లిగూడూరు : 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఎంపీడీఓ హేమలత అన్నారు. మండలంలోని వరిగొండ-1 సచివాలయంలో 'జగనన్న సురక్ష' శిబిరం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను ఆమె అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దాదాపు 699 సర్టిఫికెట్లను గురువారం అందజేసినట్లు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు కామిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ విత్తనాభివృద్ధి సంస్థ సభ్యుడు కోటా శేఖర్‌రెడ్డి, పార్టీ నేతలు నెల్లిపూడి సునీల్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, కోసూరు రవీంద్రయ్య, సర్పంచ్ సుబ్బరత్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు అనూష, ఉపసర్పంచ్ హరి పాల్గొన్నారు.

చెంతకే సేవలు

బుచ్చిరెడ్డిపాళెం: జగనన్న సురక్ష ద్వారా అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సేవలు అందిస్తున్నారని డీపీఓ సుస్మితారెడ్డి అన్నారు. మండలంలోని మునులపూడిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె హాజరై, ధ్రువీకరణ పత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ సుధీర్, ఎంపీడీఓ పెంచలశ్యామ్ పాల్గొన్నారు.

- బుచ్చి నగర పంచాయతీలోని మూడో సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొని, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు టంగుటూరు మల్లికార్జున్‌రెడ్డి, కౌన్సిలర్లు జయంతి, మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్, సత్యనారాయణ, అనంతమ్మ పాల్గొన్నారు.

విశేషాదరణ

కోవూరు : జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషాదరణ లభిస్తోందని డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో వారు పాల్గొని, ధ్రువీకరణ పత్రాలను అందించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కవరగిరి శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిశోర్‌సింగ్, ఏఏబీ మండల చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఉపసర్పంచ్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

- **కోవూరు (విడవలూరు) :** మండలంలోని ఊటుకూరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాల్గొని, ధ్రువీకరణ పత్రాలను అందించారు. తహసీల్దార్ శ్యామ్ సుందరరాజా పాల్గొన్నారు.



కొడవలూరు : కొత్తవంగల్లులో సర్టిఫికెట్ అందజేస్తున్న చలపతిరావు



బుచ్చిరెడ్డిపాళెం : మునులపూడిలో సర్టిఫికెట్లను అందజేస్తున్న డీపీఓ సుస్మితారెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం : మూడో సచివాలయంలో..



కోవూరు మండల కేంద్రంలో..



విడవలూరు : ఊటుకూరులో..



ముత్తుకూరు : మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రత్యూష



టీపీగూడూరు : వరిగొండ-1 సచివాలయంలో..

జగన్ వెంటే రాష్ట్ర ప్రజలు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట : ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరగడం, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందుతుండడంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే రాష్ట్ర ప్రజలు ఉన్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పున్నూరు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఆయన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రతిఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ గడపకు వెళ్లినా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

బాబు, పవన్‌లకు మతి భ్రమించింది

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబు, పవన్‌లకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే ప్రసన్న అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎన్నడూ రాష్ట్రాన్ని పట్టించుకోలేదని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పదవీ కాలంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఏపీ పాలనను ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ప్రశంసిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాలకు సైతం కూడా లక్షల్లో లబ్ధి జరిగిందని వెల్లడించారు. బాబు, పవన్ తపస్సు చేసినా ముఖ్యమంత్రి కాలేరన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరి శ్రీనివాసులురెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ గుణపాటి సురేష్‌రెడ్డి, తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీఓ నాగేంద్రబాబు, స్థానిక నాయకులు గొల్లపల్లి అవినాష్, ముంగర విజయ్‌కుమార్, కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు బాలబాలమ్మ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాయాల్లేని విద్యుత్ అందించాలి

- ట్రాన్స్‌కో ఈఈ పరంధామయ్య

కొడవలూరు: అంతరాయాల్లేని విద్యుత్ సరఫరా అందించాలని ట్రాన్స్‌కో నిర్వహణ, సంరక్షణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పరంధామయ్య సూచించారు. మండలంలోని పద్మనాభసత్రం సబ్‌స్టేషన్‌ను గురువారం ఆయన పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్వహణ సక్రమంగా జరగాలన్నారు. తద్వారా అంతరాయాలను పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. సబ్‌స్టేషన్ నిర్వహణ బేషుగ్గా ఉండని తెలిపారు. ఏమైనా కారణాల వల్ల విద్యుత్ అంతరాయాలుంటే విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సబ్‌స్టేషన్ నిర్వహణలో అలక్ష్యం ప్రదర్శిస్తే ఏఈ, షిఫ్ట్ ఆపరేటర్‌లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈఈ వెంట ఏఈ ఎం.రాములు, విద్యుత్‌శాఖ సిబ్బంది ఉన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఈఈ

విద్యార్థులకు అభినందన



వెంకటాచలం : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



మనుబోలు: తరుణ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం

వెంకటాచలం : మండలంలోని పూడిపర్తి పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. పాఠశాలకు చెందిన మల్లి శిరీష, హశ్వంత్ సాయి అనే విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరు ట్రిపుల్ ఐటీకి ఎంపికవడంతో ఇద్దరు విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

- **మనుబోలు:** స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి తరుణ్ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. కుడితిపల్లి గ్రామానికి చెందిన తరుణ్ పదో తరగతి పరీక్షల్లో 562 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. దీంతో పాఠశాలలో గురువారం తరుణ్‌ను హెచ్‌ఎం డేవిడ్ అభినందించారు.

చిరుధాన్యాలపై దృష్టి సారించండి

కోవూరు (విడవలూరు) : రైతులు చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ శివన్నారాయణ అన్నారు. మండల కేంద్రంలో దేవెళ్ల శ్రీనివాసులురెడ్డి పొలంలో వరిపంట మీద శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. వరిలో ఆకునల్లి, కాండం తొలుచు పురుగులు, ఆకుముడతల గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పరంశివ, కోవూరు ఏడీ డి.సుజాత, ఏఓ పీవీ కృష్ణయ్య, వీఏఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివన్నారాయణ

మాదకద్రవ్యాలతో అనర్థాలు

తోటపల్లిగూడూరు : మాదకద్రవ్యాలతో అనేక అనర్థాలు ఉన్నాయని, వాటికి దూరంగా ఉండాలని ఎస్ఈబీ సీఐ బాలకృష్ణ సూచించారు. మండలంలోని చెన్నపల్లిపాళెం ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్ అనే అంశాలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాయిప్రసాద్, మహిళా పోలీసులు నిఖిత, శ్రావణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

పల్లాప్రోలుపై ప్రత్యేక శ్రద్ధ

- వైద్య, రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిత్యం పర్యవేక్షణ

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని పల్లాప్రోలు గ్రామంలో డయేరియాతో ముగ్గురు మృతిచెందడం, పలువురు అస్వస్తతకు గురి కావడంతో జిల్లా వైద్య, రెవెన్యూ, పంచాయతీ యంత్రాంగం అప్రమత్తమై ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రతి వీధిలో బ్లీచింగ్ చల్లించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితులపై వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరాతీస్తున్నారు. ఎవరికీ ఏమీ కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.



ప్రజలకు సూచనలు చేస్తున్న వైద్య సిబ్బంది

క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పాడి రైతులకు మందులు అందజేత

ముత్తుకూరు : సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ ఏడీ డాక్టర్ నిర్మల అన్నారు. మండలంలోని మునునూరువారిపాళెంలో ఉచిత పశువైద్య శిబిరం గురువారం జరిగింది. నేలటూరులోని ఎస్ఈఐఎల్ సంస్థ సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు. సర్పంచ్ మునుకూరు జనార్ధనరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు మందులు పంపిణీ చేశారు. స్థానిక పశువైద్యుడు గోవర్ధన్ పాల్గొన్నారు.

న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

నెల్లూరు (లీగల్): కృష్ణా జిల్లా మొవ్వ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావుపై దుండగుల అమానుష దాడికి నిరసనగా కోర్టు విధులను న్యాయవాదులు నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బహిష్కరించి నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ మాట్లాడారు. దుండగులను కఠినంగా శిక్షించడంతో పాటు అడ్వొకేట్ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.

వ్యాధుల నుంచి రక్షణకే మిషన్ ఇంద్రధనుష్

నెల్లూరు(బారకాసు): శిశువులు, పిల్లలు, గర్భిణులను వ్యాధుల నుంచి రక్షించేందుకు మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ రీజినల్ మేనేజర్ డాక్టర్ మేజర్ పేర్కొన్నారు. కార్యక్రమం అమలవుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గానూ కిసాన్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. గర్భిణులు, ఐదేళ్లలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను ఆరోగ్య సిబ్బంది వేశారానే అంశాన్ని ఆరాతీశారు.

రాజకీయ అజ్ఞాని పవన్




మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

- ప్రజలను మోసగించే పనిలో చంద్రబాబు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : రాజకీయాల్లో ఏ మాత్రం పరిపక్వత లేని పవన్ కల్యాణ్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజల్లో అజ్ఞానిగా మిగిలిపోయాడని, ప్రజలను మోసగించే పనిలో చంద్రబాబు ఉన్నాడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో రూ.20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీని ఎదుర్కోలేక పవన్‌కల్యాణ్, చంద్రబాబు కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలా? రెండు పార్టీలు బీజేపీని కలుసుకుని పోటీ చేయాలా? తేల్చుకోలేకపోతున్నట్లు మంత్రి విమర్శించారు. ఎంత మంది కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ సింగిల్‌గానే ఎన్నికల బరిలో నిలిచి ప్రజల అభిమానాన్ని పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఏమి ఒరగబెట్టాడని ఓట్లు అడుతాడని ప్రశ్నించారు. వలంటీర్ వ్యవస్థను దెబ్బతీసే కుట్రలో పవన్‌కల్యాణ్ ఉన్నాడని, ఈ మేరకు వారిపై అవాకులు చవాకులు పేలినట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం చంద్రబాబు సంక్షేమ పథకాల అమలుపై నోటికి వచ్చినట్లు విమర్శించాడని, మహానాడులో అమ్మఒడి పథకాన్ని ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ ఇస్తాననడం అతడి మోసపూరిత వాగ్దానాలకు నిదర్శనమన్నారు. సీఎం జగన్ చెప్పిందే చేస్తారని, భారతదేశంలో ఎక్కడా ఏపీలో అమలు చేస్తున్న పథకాలు లేవన్నారు. రూ.1.60 లక్షల కోట్ల నగదును నాలుగేళ్లలో నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో వేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తాటిపర్తి గ్రామానికి విచ్చేసిన మంత్రికి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ సుబ్బరాయుడు, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ ఇండ్ల ఆ దిలక్ష్మి, ఉపసర్పంచ్ పాములూరు లచ్చారెడ్డి, ఎంపీటీసీ టి.చెంచమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, మాజీ సర్పంచ్ పి.పోలిరెడ్డి, నాయకులు పి.నారాయణరెడ్డి, తహసీల్దార్ వీరవసంతకుమార్, ఎంపీడీఓ నగేష్ కుమారి, వైద్యాధికారి రమేష్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ముత్తుకూరు : మండలంలోని నేలటూరు బీసీకాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుధవారం రాత్రి ఓ పూరిల్లు దగ్ధమైంది. నల్లబాయి సుబ్రహ్మణ్యం దంపతులు ఇంట్లో నిద్రిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లోని భార్యభర్తలు భయంతో వెలుపలకు పరుగులు తీశారు. చెలరేగిన మంటలు పూర్తిగా వ్యాపించడంతో ఇల్లు కాలిపోయింది. గృహోపకరణాలు, దుస్తులు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక వైఎస్సార్‌సీపీ నేత గురువారం బాధితులను పరామర్శించి, రూ.5,000ల ఆర్థిక సాయం చేశారు.



నారాయణ కళాశాల ఎదుట ధర్నా

నెల్లూరు (టౌన్): ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు స్టోన్‌హౌస్‌పేటలోని నారాయణ జూనియర్ కళాశాల ఎదుట ధర్నాను గురువారం చేపట్టారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాకీ, నేతలు ప్రేమ్, రాజేష్, కార్తీక్, రహంతుల్లా, విశ్వంత్, రవి పాల్గొన్నారు.

నల్లపాళెంలో భూముల రీసర్వే పూర్తి

పొదలకూరు : మండలంలోని నల్లపాళెం గ్రామంలో భూముల రీసర్వే పూర్తయింది. తాటిపర్తి పంచాయతీలో ఉన్న నల్లపాళెం గ్రామాన్ని మూడో విడత భూముల రీసర్వేకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భూములను సర్వే చేశారు. గ్రామంలో మొత్తం 1,837.40 ఎకరాలు ఉండగా భూముల సర్వేను పూర్తి చేసి గ్రౌండ్ ట్రూతెనింగ్ చేస్తున్నారు. సర్వే పూర్తయిన భూముల వద్ద సంబంధిత రైతులను దగ్గర పెట్టుకుని గట్లు, హద్దులను ఏర్పాటు చేస్తున్నారు. తర్వాత సర్వేరాళ్లను నాటిస్తామని సర్వేయర్ వెల్లడించారు. నెల్లూరు ఆర్డీఓ మలోల నల్లపాళేనికి వచ్చి సర్వే వివరాలను తెలుసుకుని వెళ్లారు. సమగ్ర భూముల సర్వేను పూర్తి చేసి త్వరలో పాసుపుస్తకాలను పంపిణీ చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత



తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ గమ్మళ్లపాళెం గ్రామంలో కల్లుగీత కార్మికుని కుటుంబానికి జిల్లా కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ సభ్యులు గురువారం ఆర్థిక సాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన అన్నం వెంకటేశ్వర్లు అనే కల్లుగీత కార్మికుడు ఇటీవల చెట్టుపై నుంచి పడి మరణించాడు. దీంతో ఆ సమితి ట్రస్ట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్‌గౌడ్ కోడూరుకు చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల నగదును అందించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్‌గౌడ్, ఉప్పాల రామకృష్ణగౌడ్, తాతా సుబ్బారావుగౌడ్, తాతా పెంచలయ్యగౌడ్, మలిశెట్టి చిన్నబ్బయ్యగౌడ్, కాల్తిరెడ్డి సీతారామయ్యగౌడ్ పాల్గొన్నారు.

గీత కార్మికుడి మృతి

మనుబోలు: తాటిచెట్టు ఎక్కినప్పుడు గుండెపోటు రావడంతో కిందపడి కల్లుగీత కార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని వడ్లపూడిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కోసూరు హరేంద్ర(35) గురువారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా గుండెపోటుకు గురై కింద పడి మృతిచెందాడు. ఆ సమయంలో పొలాల వద్ద ఉన్న వ్యక్తులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హరేంద్రకు భార్య మాధవి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.